# అధిక వర్షపాత సమయంలో పొగాకు నారుమడుల యాజమాన్యము

ప్రస్తుత పరిస్థితుల్లో ఉత్తరాంధ్ర తేలిక నేలల్లో పొగాకు నారుమడి వివిధ దశలలో ఉన్నది. గత రెండు రోజులుగా "అర్నబ్" తుఫాన్ వలన ఉత్తరాంధ్ర తేలిక నేలల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తునాయి. ఇంకా ఒకటి రెండు రోజులు వర్షాలు,జల్లులు మరియు ఆకాశం మేఘావృతం మై ఉండచ్చు అని ఇండియన్ మెటిరీయాలజికల్ డిపార్టుమెంట్ వారు అంచనా వేయుచున్నారు. నాణ్యమైన నారు దృఢమైన పొగాకు తోటలకు పునాది. ఆరోగ్యవంతమైన నారును పెంచుకొనే క్రమంలో సరైన యాజమాన్య పద్ధతులను పాటించడం తప్పనిసరి. ఈ సమయంలో నారు మడిలో తీసుకోవల్సిన జాగ్రత్తలు

## సాంప్రదాయ పద్ధతి

- ✓ అధిన వర్షాల తాకిడికి మడి కోతకు గురికాకుండా, విత్తనం మరియు మొలక దశలో ఉన్న విత్తనం కొట్టుకొని పోకుండా ఎండిన వరి గడ్డిని కప్పాలి.
- ✓ అధిక వర్షపాతం ఉన్నప్పుడు, నీటి తడులు తగ్గించాలి.
- ✓ నారు మడిపై నీరు నిల్వ ఉండకుండా నీరు పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలి
- ✓ నారు తీయు సమయంలో మడిలో ఎక్కువ తడి లేకుండా జాగ్రత్త పడాలి.

## గ్రీన్ టెక్ (పాలీ ట్రేలలో నారు పెంపకం)

- ✓ గ్రీన్ టెక్ లో అధిక తేమ ఉన్నప్పుడు, ప్రక్క తెరలు పైకి లేపి గాలి ఆడే విధంగా చేయాలి.
- ✓ అధిక వర్షపాతం ఉన్నప్పుడు, నీటి తడులు తగ్గించాలి.
- ✓ గ్రీన్ టెక్ లో పాలిథీన్ షీట్ మరియు షేడ్ నెట్ లో రంధ్రాలు లేకుండా ఉండాలి. పాలిథీన్ షీట్ లూజుగా లేకుండా ఎర్పాటు చేయాలి.
- ✓ ట్రే మీడియం కొరకు 200 కిలోల కోకోపిట్ కు 1 కిలో వేప పిండి, ట్రైకోడెర్మా విరిడి, వ్యామ్, జీవన ఎరువులు ఒక్కో కిలో కలుపు కోవాలి. దీనివలన తెగుళ్ళ బెడద తగ్గించవచ్చు.

## రీ సెట్టింగ్ తర్వాత తీసుకోవల్సిన జాగ్రత్తలు

- ✓ రీ సెట్టింగ్ చేసిన ట్రేలను పాలిథీన్ షీట్ పరిచిన ఎత్తైనమడులపై ఉంచాలి. ఎక్కువ వర్షాలు పడుతున్నప్పుడు, ఈ పాలీథీన్ షీట్ పై నీరు నిలవకుండా చూడాలి. పాలీథీన్ షీటుపై నీరు నిలుచుట వలన అధిక తేమ వాతావరణం ఏర్పడి శిలీంద్రపు తెగుళ్ళు అయినటువంటి నారుకుళ్ళు మరియు కాండం కుళ్ళు ఆశించే ఆస్కారం ఉన్నది.
- ✓ అధిక వర్షాల నుండి రీ సెట్టింగ్ చేసిన ట్రేలను రక్షణ కల్పించ డానికి పాలిథీన్ షీటును పందిరిలా ఏర్పాటు చేయవలెను.
- ✓ ఎక్కువ వర్షాలు కురవడం వలన ట్రేలలో ఉన్నటువంటి పాట్లు ఎల్లప్పుడు అధిక తేమతో ఉండడం వలన నారు ఎదుగుదల ఆగిపోవడం, మెక్కలు రంగు తిరగడం మరియు శిలీంద్రాలు ఆశించి తెగుళ్ళ బారిన పడటం జరుగుతుంది. కావున ట్రే మీడియం అత్యధిక తేమ లేకుండా చూసుకోవాలి.
- ✓ అధిక తేమ వలన వేరు వ్యవస్థ తగినంత అభివృద్ధి చెందక పోతే, మోనో అమ్మోనియం ఫాస్ఫేట్ (12:61:0) పిచికారీ చేసినచో వేరు పెరుగుదలకు తోడ్పడుతుంది.
- ✓ నారుమడుల్లో తెగుళ్ళు ఆశించినచో వాటి నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ (బ్లైటాక్స్) @ 2 గ్రా/ఒక లీటరు నీటికి లేదా అజాక్సిస్ట్రోబిన్ @ 5 మీ.లీ/10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయవలెను.

- ✓ వర్షాలు ఆగిపోయిన ఎడల మొక్క ఎదుగుదల రావడానికి నీటిలో కరిగే 19:19:19 ఎరువును @ 3 గ్రా/లీటరు నీటికి కలిపి బూస్టర్ డోసుగా పిచికారీ చేయవలెను.
- ✓ అధిక వర్షాల వలన నాట్లు ఆలస్యం అయినచో, ఆకు తృంచి (క్లిప్పింగ్) వెంటనే 20 గ్రా. బ్లైటాక్సును 10 లీ నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ✓ ట్రేలలో పెంచిన నారును క్లిప్పింగ్ (ఆకు త్రుంచుట) ప్రక్రియ ద్వారా పొలంలో నాటేందుకు వాతావరణం ఎ ప్పుడు అనుకూలంగా ఉంటే అప్పుడే నాటుకోవచ్చు.

## సస్య రక్షణ

అధిక వర్షపాతం, తేమ మరియు మబ్బుల వాతావరణంలో నారు మడుల్లో ప్రధానంగా మాగుడు తెగులు, నారు కుళ్ళు తెగులు మరియు పొగాకు లద్దె పురుగు ఆశించే ఆస్కారమున్నది. పైన తెల్పబడిన జాగ్రత్తలు పాటిస్తూ, తప్పని సరి పరిస్థితుల్లో మాత్రమే తెగులు లేదా పురుగు మందులను పిచికారీ చేయాలి.

మాగుడు తెగులు





నారు కుళ్ళు తెగులు



- ✓ విత్తిన 30 రోజుల లోపు, పై తెగుళ్ళు తీవ్రముగా వున్నప్పుడు బ్లైటాక్సు 20 గ్రా. + 1 గ్రా. ప్లాంటామైసిన్ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయవలెను.
- ✓ విత్తిన 30 రోజుల తర్వాత, ఈ తెగుళ్ళ నివారణకుఅజాక్సిస్ట్రోబిన్ (అమిస్టార్) @ 5 మీ.లీ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయవలెను.

### పొగాకు లద్దె పురుగు



- ✓ ఈ పురుగు ఉధృతి ఎక్కువుగా వున్నప్పుడు, ఇమామిక్టిన్ బెంజోయేట్ @ 5గ్రా. 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయ వలెను.

పైన తెల్పబడిన సస్య శిక్షణ మరియు సస్య రక్షణా పద్ధతులను అనుసరిస్తూ ఆరోగ్యవంతమైన మరియు దృఢ మైన నారును పెంచగలరని ఆశిస్తున్నాము.

"ఆరోగ్యవంతమైన నారుతోనే సేద్యం - అధిక దిగుబడి సాధ్యం"